TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 9 | 26- 3 - 2024 మంగళవారం | పేజీలు : 6 | వెల.4/-

# బీఆర్ఎస్ జాబితా విడుదల



## బీఆర్ఎస్ శంఖారావం

### ఉగాది తర్వాతే ముహూర్తం

**అప్పడే కేసీఆర్ ప్రచారం ప్రారంభం**

- 17 లోక్‌సభ స్థానాల్లో సభలూ, ర్యాలీలూ
- అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోలు
- కార్నర్ మీటింగ్‌లకు ఇంపార్టెన్స్
- బస్సులోనే ప్రయాణించే అవకాశం
- సెకండరీ కేడర్‌కు ప్రచారంలో ప్రాధాన్యం
- పార్టీ పటిష్టతపై కూడా దృష్టి పెట్టిన గులాబీ అధినేత

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు బీఆర్ఎస్ ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. రాష్ట్రంలో అధికారం చేజారడంతో కేడర్‌లో స్థైర్యం దెబ్బతిన్న వేళ.. నేతలంతా ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. దీంతో గులాబీ బాస్ తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని సర్వే ఫలితాలు చెబుతుండడంతో అధినేత స్వయంగా రంగంలోకి దిగుతున్నట్టు తెలుస్తోంది. శ్రేణులలో ధైర్యం నింపేందుకు, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి తమ సత్తా చాటేందుకు కేసీఆర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

**రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు..**

కాంగ్రెస్, బీజేపీల కంటే బీఆర్ఎస్ అత్యధిక స్థానాలుసాధించాలనే టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. దాదాపు బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక పూర్తైన నేపథ్యంలో ఉగాది పండుగ తర్వాత కేసీఆర్ ప్రచారం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ బహిరంగ సమావేశాలకే ఇంపార్టెన్స్ ఇచ్చి.. వాటితో పాటు రోడ్ షోలు, కార్నర్ మీటింగులలో కూడా ఎక్కువగా పాల్గొనాలని కేసీఆర్ డిసైడ్ అయినట్టు సమాచారం అందుతోంది.

**సికింద్రాబాద్ బరిలో పజ్జన్న..**

రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం ఉండేలా పార్టీ శ్రేణులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు గానూ... 13 స్థానాలకు ఇంతకుముందే అభ్యర్థులను డిసైడ్ చేసిన కేసీఆర్.. మరో మూడు స్థానాలకు కూడా క్యాండిడేట్స్‌ని ప్రకటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామ మల్లేష్ బరిలో దిగుతున్నారు. ఇక.. హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిని సోమవారం ప్రకటించి సామాజిక సమతూకం పాటించినట్టు తెలుస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని హైదరాబాద్ లోక్‌సభ స్థానంలో కేసీఆర్ పోటీకి దింపారు.

**మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ఇదే**

| | | |
|---|---|---|
| 1)ఖమ్మం | నామా నాగేశ్వర్ రావు | (ఓసీ) |
| 2) మహబూబాబాద్ | మాలోత్ కవిత | (ఎస్టీ ) |
| 3) కరీంనగర్ | బోయినిపల్లి వినోద్ కుమార్ | (ఓసీ) |
| 4 )పెద్దపల్లి | కొప్పుల ఈశ్వర్ | (ఎస్ సి) |
| 5 )మహబూబ్ నగర్ | మన్నె శ్రీనివాస్ రెడ్డి | (ఓసీ) |
| 6)చేవెళ్ల | కాసాని జ్ఞానేశ్వర్ | (బీసీ) |
| 7)వరంగల్ | డాక్టర్ కడియం కావ్య | (ఎస్సీ) |
| 8 )నిజామాబాద్ | బాజి రెడ్డి గోవర్ధన్ | (బీసీ) |
| 9 )జహీరాబాద్ | గాలి అనిల్ కుమార్ | (బీసీ) |
| 10 ) ఆదిలాబాద్ | ఆత్రం సక్కు ( ఆదివాసీ) | (ఎస్టీ ) |
| 11 )మల్కాజ్ గిరి | రాగిడి లక్ష్మా రెడ్డి | (ఓసీ) |
| 12)మెదక్ | పి .వెంకట్రామి రెడ్డి | (ఓసీ) |
| 13 )నాగర్ కర్నూల్ | ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ | (ఎస్సీ) |
| 14) సికింద్రాబాద్ | తీగుళ్ల పద్మారావు గౌడ్ | ( బీసీ) |
| 15) భువనగిరి | క్యామ మల్లేశ్ | (బీసీ) |
| 16) నల్గొండ | కంచర్ల కృష్ణారెడ్డి | (ఓసీ) |
| 17) హైదరాబాద్ | గడ్డం శ్రీనివాస్ యాదవ్ | ( బీసీ) |




**అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం..**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే మొత్తం 17 స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్ అభ్యర్థి ప్రకటనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయ్యింది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమతూకం పాటించడంతో బహుజన ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నది. ప్రజాబలం ఉన్న నేతలను ఎంపికచేయడం ద్వారా ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారు. లిస్టు ప్రకటనతోనే ఒక విశ్వాసం నెలకొనడం గమనార్హం.ఇటీవలి అసెంబ్లీ ఫలితాల అనంతర పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ పాలనను ప్రజలు తిరిగి గుర్తుకుచేసుకుంటున్న పరిస్థితి ఉన్నది. ఇది సర్వత్రా వ్యాపిస్తున్నది.

**ప్రజలకు చేరువయ్యేందుకు కేసీఆర్ ప్లాన్..**

ఈ నేపథ్యంలో ముందుకు వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు పార్టీ సన్నద్ధమైంది. అధినేత కేసీఆర్ దీవెనలతో ఎన్నికల కార్యక్షేత్రంలోకి ఎక్కడికక్కడ అభ్యర్థులు దూసుకుపోనున్నారు. కాగా, ఇప్పటికే ప్రకటించిన కొందరు అభ్యర్థులు వారి వారి లోక్‌సభ నియోజక వర్గాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రజల్లోంచి అనూహ్యమద్దతు లభిస్తుండడం గమనార్హం. కాగా ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు అధినేత కేసీఆర్ త్వరలోనే రంగంలోకి దిగనున్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్త పర్యటనలతో అటు పార్టీ శ్రేణుల్లో ఇటు ప్రజల్లో పునరుత్తేజాన్ని నింపి బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రజా మద్దతు కూడగట్టనున్నారు.

## వెనక్కి మళ్లిన గాలి!

### బీజేపీలో చేరిన జనార్దన్ రెడ్డి

- సొంత గూటికి చేరిన గనుల వ్యాపారి
- సంతోషంగా ఉందని ట్వీట్
- పార్టీని బీజేపీలో విలీనం చేసినట్టు వెల్లడి
- బళ్లారి, కొప్పళ, రాయచూర్, హావేరి జిల్లాల్లో బీజేపీకి పెరగనున్న బలం

లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్నాటకలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన గనుల వ్యాపారి, మాజీ మంత్రి, కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీ వ్యవస్థాపకుడు గాలి జనార్దన్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు. సోమవారం ఉదయం ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బీఐ విజయేందర్ సమక్షంలో భార్య అరుణ లక్ష్మితో కలిసి కమలం పార్టీ కండువా కప్పుకున్నారు. తన కేఆర్‌పీపీ పార్టీని బీజేపీలో విలీనం చేశారు.

**సొంతగూటికి రావడం సంతోషం..**

ఈ రోజు నేను కేఆర్‌పీపీని బీజేపీలో విలీనం చేసి.. ఆ పార్టీలో చేరాను. మూడోసారి మోదీకి మద్దతు ఇవ్వడానికి నేను తిరిగి సొంతగూటికి వచ్చినందుకు సంతోషంగా ఉంది. బేషరతుగా పార్టీలో చేరాను. నాకు ఎటువంటి పదవులూ అవసరం లేదు.. అని బీజేపీలో చేరిన అనంతరం గాలి జనార్దన్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మరోవైపు గాలి జనార్దన్ రెడ్డి దంపతులకు యడియూరప్ప, ఇతర బీజేపీ నేతలు



పార్టీలోకి స్వాగతం పలికారు.

**మైనింగ్ కేసులో జైలుకు..**

ఒకప్పుడు కన్నడ రాజకీయాల్లో చక్రంతిప్పిన గాలి జనార్దన్ రెడ్డి మైనింగ్ అక్రమ తవ్వకాల కేసులో అరెస్టయ్యాడు. ఈ కేసులో సీబీఐ అధికారులు 2011 సెప్టెంబర్‌లో అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన గాలి మళ్లీ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. అయితే, గతంలోలాగా పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. గత ఎన్నికల్లో తన పార్టీ తరపున ఆయన ఒక్కరే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీలో చేరి తనపార్టీని విలీనం చేశారు. తాజా పరిణామంతో బళ్లారి, కొప్పళ, రాయచూర్, హావేరి జిల్లాల్లో పార్టీకి మరింత బలం వస్తుందని కమలనాథులు భావిస్తున్నారు.

## జేపీ నడ్డా భార్య కారు చోరీ

- ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు
- ఇంటి ముందు కారు కొట్టేశారన్న బీజేపీ నేత
- కేసు నమోదు, దర్యాప్తు చేస్తున్న పోలీసులు

భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భార్య కారు చోరీకి గురైంది. ఢిల్లీలో గల గోవింద్‌పురి ప్రాంతంలో కారు అపహరణకు గురైనట్లు సమాచారం. మార్చి 19వ తేదీన మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య కారు చోరీకి గురైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. తెల్లటి టయోటా ఫార్చునర్ కారును డ్రైవర్ జోగిందర్ సర్వీసింగ్ కోసం తీసుకెళ్లాడు. సర్వీసింగ్ అనంతరం కారును నడ్డా నివాసానికి తీసుకొస్తున్నాడు. మార్గం మధ్యలో తన నివాసం వద్ద భోజనం చేసేందుకు కారును ఆపాడు. కారును ఇంటి ముందు ఆపి భోజనం చేసి వచ్చే సరికి కారు కనిపించలేదు. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కారుకోసం గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించిన పోలీసులు.. కారును గురుగ్రామ్ వైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు. అపహరణకు గురైన కారు హిమాచల్ ప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబర్‌తో ఉంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకూ కారు ఆచూకీ మాత్రం తెలియరాలేదని సమాచారం. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పసుపు సేనలో సిగపట్లు

- సీట్ల కోసం జగడాలు
- ఆరు స్థానాలపై అలకలు
- అధిష్టానానికి తలపోటు
- గుమ్మనూరు గుంభనం
- కళా, గంటాకు చింతపల్లి
- అనంతపురంపై జనసేన ఆట
- సొంత స్థానాలపైనే సీనియర్ల పట్టు

తాము పోటీ చేస్తున్న 144 నియోజకవర్గాల్లో 138 చోట్ల అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు ఓ ఆరు నియోజకవర్గాలను ఎందుకు వదిలేశారు? ఈ స్థానాలను పక్కన పెట్టటంలో ప్రత్యేక వ్యూహం ఉందా? లేక సమర్థులు లభించలేదా? ఆరు సీట్లపై టీడీపీ కసరత్తు ఏంటి? ఆ ఆరు ప్రాంతాల్లో స్లో సైక్లింగ్కు కారణమేంటీ?

**మార్పుతోనే అసలు రగడ**

టీడీపీ పెండింగ్ పెట్టిన ఆరు స్థానాల్లో దాదాపు నాలుగు చోట్ల సీనియర్ నేతలు టికెట్లు ఆశిస్తుంటే.., అక్కడ ప్రత్యర్థులు బలంగా ఉండటంతో టీడీపీ అధిష్ఠానం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఉత్తరాంధ్రలోని చీపురుపల్లి, భీమిలి.. రాయలసీమలోని అనంతపురం అర్బన్, గుంతకల్లు, ఆలూరు, రాజంపేట స్థానాలను పెండింగ్ లో పెట్టింది. ఈ ఆరు స్థానాల నుంచి టీడీపీ సీనియర్ నేతలు కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావు, గుమ్మనూరు జయరాం, ప్రభాకర్ చౌదరి తదితర సీనియర్లు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ సీనియర్లుగా చెప్పే తమ సొంత నియోజకవర్గాలోనే పోటీ చేస్తామని, ఇతర స్థానాలకు వెళ్లే ప్రసక్తి లేదని భీష్మించటంతో అసలు సమస్య ఎదురైంది. టికెట్ల ఖరారు పెండింగ్ పడింది.

**గుమ్మనూరు గుంభనం**

మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం పరిస్థితి గుంభనంగా మారింది. తన సిట్టింగ్ స్థానం ఆలూరు టికెట్ ను నిరాకరించారనే కారణంతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.ఆలూరులో మహిళా నేత, కోట్ల సుజాతమ్మ అభ్యర్థనతో జయరాంకు పక్క జిల్లాలోని గుంతకల్లు సీటు ఇస్తామని హామీ ఇచ్చారుజయరాం కూడా ఇందుకు సిద్ధమే అన్నారు. కానీ, మూడో జాబితా విడుదల చేసినా.. అందులో జయరాం పేరు లేదు. దాంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆ మూడింట ఊగిసలాట..**

ఇక మిగిలిన నియోజకవర్గాల్లో అనంతపురం అర్బన్, దర్శి, రాజంపేట స్థానాలపై మిత్రపక్షాలతో ఊగిసలాట కొనసాగుతోంది. దర్శి స్థానాన్ని మాజీ మంత్రి సిద్దా రాఘవరావు కుటుంబం టీడీపీ టికెట్ కోసం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం వైసీపీలో ఉన్న సిద్ధా.. దర్శి టికెట్ ఇస్తే టీడీపీలోకి వచ్చేస్తామని సంకేతాలు పంపుతున్నట్లు చెబుతున్నారు.

**అనంతపురం కోసం జనసేన పట్టు..**

ఇక అనంతపురం అర్బన్ నుంచి సీనియర్ నేత ప్రభాకర్ చౌదరి పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు. . ఇక రాజంపేటలోనూ సమర్థుల కోసం అన్వేషణలో భాగంగా పెండింగ్ లో పెట్టినట్లు



చెబుతున్నారు. మొత్తానికి ఈ ఆరు సీట్లకు అభ్యర్థుల ఎంపిక అధినేతకు సవాల్ గా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఆరు నియోజకవర్గాల్లో నలుగురు సీనియర్ల రాజకీయ భవిష్యత్తు ముడిపడి ఉండటంతో టీడీపీ అధినేత నిర్ణయం ఎలా ఉంటుంది అనేది ఉత్కంఠకు గురి చేస్తోంది.

**చీపురుపల్లిలో గంటా.. కళా**

చీపురుపల్లి నుంచి ఇద్దరిలో ఒకరు పోటీ చేయాలని కళా వెంకట్రావు, గంటా శ్రీనివాసరావులకు చంద్రబాబు ఖరాఖండీగా చెబుతుండటంతో ఆ ఇద్దరూ డైలమాలో పడిపోతున్నారు. వాస్తవానికి ఈ ఇద్దరికీ చీపురుపల్లితో పెద్దగా సంబంధాలు లేవు. ఓ విధంగా కళా వెంకట్రావు సోదరుడి భార్య మృణాళిని ఆమె కుమారుడు నాగార్జున గత పదేళ్లుగా చీపురుపల్లి కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నారు. ఆ ఇద్దరి వల్ల టీడీపీకి చీపురుపల్లిలో డ్యామేజ్ జరిగిందని పార్టీ హైకమాండ్ కు రిపోర్టు రావడం ఆ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర రాజకీయాలను శాసిస్తున్న బొత్స ప్రాతినిధ్యం వహించటంతో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గంటా లేదా కళా ఇద్దరిలో ఎవరో ఒకరు చీపురుపల్లిలో పోటీకి సమ్మతిస్తే భీమిలిపైనా సస్పెన్స్ తొలగిపోయే ఛాన్స్ ఉంది. కళా సొంత నియోకవర్గం రాజాం ఎస్సీ రిజర్వు కావడంతో ఆయన మూడు ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి పోటీ చేశారు. ఇప్పుడు ఆ స్థానాన్ని పొత్తులో భాగంగా బీజేపీకి కేటాయించడంతో.. కళాకు ప్రత్యామ్నాయంగా చీపురుపల్లి చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇలా చీపురుపల్లిపై సస్పెన్స్ వీడితేనే కళా, గంటా పోటీపైన సస్పెన్స్ వీడే అవకాశం ఉంది.

# ఓం..భీమ్..బుష్!

## అంతా అమితోత్సాహం

- ఆరింటిలో నాలుగు గెలుపు గుర్రాలేనట
- రాజమండ్రిలో తంత్రంపై అనుమానాలెన్నో
- నరసాపురంలో నీరసం .. అనకాపల్లిపై గంపెడాశలు
- తిరుపతి, రాజంపేటల్లో టీడీపీనే దిక్కు
- ఏపీ బీజేపీ స్థితి, గతిపై అంచనాలెన్నో



ఏపీలో పాగా గ్యారెంటీపై బీజేపీ ఊహాగానాలు

ఏపీలో ఆరు ఎంపీ స్థానాల్లో పోటీకి తమ కమలదళాన్ని బీజేపీ సిద్ధం చేయగా... సామాజిక, ఆర్థికాంశాల్లో బీజేపీ వ్యూహంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2014 ఎన్నికల్లో టీడీపీతో ప్రత్యక్షంగా.. జనసేనతో పరోక్షంగా పొత్తు పెట్టుకున్న బీజేపీ నాలుగు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి.. రెండింటిని కైవశం చేసుకుంది. 2024 ఎన్నికల్లో ఇవే రెండు పార్టీల పొత్తుతో ఆరు స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అరకు (ఎస్టీ), తిరుపతి (ఎస్సీ), అనకాపల్లి (వెలమ), రాజమండ్రి (కమ్మ), నరసాపురం (క్షత్రియ), రాజంపేట (రెడ్డి) సామాజిక వర్గాలకు కేటాయించింది. తెలంగాణ ఎన్నికల్లో బీసీ కార్డును మోత మోగించిన బీజేపీ పెద్దలు.. ప్రతి ఎన్నికల సభలోనూ బీసీల పక్షమని గట్టిగా వక్కాణిస్తున్నారు. కానీ ఏపీ లోక్ సభ అభ్యర్థుల్లో కనీసం ఒక్క బీసీ అభ్యర్థిని కూడా తెరమీదకు తీసుకు రాకపోవటం విశేషం. ఈ విషయం సరే..

### కాషాయ పసుపు సేన స్థితి ఏమిటి?

ఏపీలో 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల సొంత బలాన్ని పరిశీలిస్తే అరకులో వైసీపీకి టీడీపీ, జనసేన గట్టిపోటీ ఇస్తే.. రాజమండ్రి, నరసాపురం సెగ్మెంట్లలో జనసేన బలంతోనే టీడీపీ ఓడిపోయింది. ఇక అనకాపల్లి లోక్ సభ స్థానంలో జనసేన ఓట్లు చీల్చటం వల్లనే టీడీపీ అభ్యర్థి ఓడిపోక తప్పలేదు. ఇక తిరుపతి, రాజంపేట నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయలేదు. ఈ మొత్తం ఆరు సీట్లల్లో నాలుగు సీట్లల్లో జనసేన ప్రభావం ఎక్కువగానే ఉంది. ఈ స్థితిలో అరకు, రాజమండ్రి, నరసాపురం, అనకాపల్లి స్థానాల్లో వైసీపీకి గట్టి దెబ్బ తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా. కాగ వైసీపీ కంచుకోటలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా తన సొంత బలంతో వైసీపీని కంగుతినిపిస్తారని, రాజకీయ ప్రస్థానంలో పునర్జీవనం కోసం కిరణ్ కుమార్ రెడ్డి వర్గం తీవ్రంగా పని చేస్తుందని ఓ అంచనా.

### గెలుపు గుర్రాలకు కళ్లాలెన్నో..

బీజేపీ గెలుపు గుర్రాలుగా అంచనా వేస్తున్న అభ్యర్థులకు అడ్డంకులూ కనిపిస్తున్నాయి. ఒకటి పొత్తు జాడ్యం. రెండు అభ్యర్థుల బలహీనతలు. మూడు సామాజిక వర్గం ముఖాభావం. రాజమండ్రి నుంచి పురందేశ్వరీ విజయం దాదాపు ఖాయంగానే అంచనా వేస్తున్నారు. ఇక్కడ కమ్మ సామాజిక వర్గం బలంగా ఉంది. అదే విధంగా జనసేన చేతిలోని సామాజిక వర్గమూ పవన్ కళ్యాణ్ కోసం కదం తొక్కుతోంది. ఐతే, గత రెండు ఎన్నికల్లో మాగంటి మురళీ మోహన్ కుటుంబానికి ఎదురు దెబ్బ తప్పలేదు. 2009లో ఉండవల్లి అరుణ్కుమార్ మీద స్వల్ప మెజారిటీతో మురళీ మోహన్ ఓడిపోయారు. ఈ స్థితిలో పురందేశ్వరీ విజయానికి తెలుగుదేశం, జనసేన కృషి తప్పని సరి. బీజేపీపై ఏమాత్రం వ్యతిరేకతతో క్రాస్ ఓటింగ్ జరిగినా పురందేశ్వరీకి నిరాశ తప్పదు. అనకాపల్లిలో సీఎం రమేష్నన్ లోకల్ హీరో కావటం తొలి అవరోధంగా కనిపిస్తోంది. అరకులో మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు స్థానిక బలం పర్వాలేదు. దీనికి తోడు ప్రస్తుత ఎంపీ గొడ్డేటి మాధవికి వైసీపీ టిక్కెట్టు ఇవ్వలేదు. అంటే ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో వైసీపీకి కొత్తపల్లి గీత చుక్కలు చూపించటం ఖాయమని బీజేపీ వర్గాల అంచనా. ఇక తిరుపతి, రాజంపేటల్లో వైసీపీకి గట్టిపోటీ తప్పదు. ఈ రెండు స్థానాల్లో గెలిచే గుర్రాల అంచనాలోనే రాజకీయ పండితులు జుట్టు పీక్కుంటున్నారు.

### నరసాపురంలో నీరసం

నరసాపురం లోక్ సభ అభ్యర్థి అంగబలం, ఆర్థిక బలంపైనే ఆందోళన నెలకొంది. భూపతిరాజు శ్రీనివాస వర్మ నిజానికి బీజేపీ సొంత బిడ్డ. ఆర్ ఎస్ ఎస్ పునాదిలో వీహెచ్ పీ శిక్షణలో ఆరితేరిన కమలనాథుడే. కానీ నరసాపురం పరిస్థితి ఇందుకు బిన్నం . ఇక్కడ ఆర్థిక స్థితిమంతుడే పోటీకి అర్హుడని రాజకీయ విశ్లేషకుల అంచనా. 1999లో తెలుగుదేశం పొత్తుతో సినీ హీరో ఉప్పలపాటి వెంకట కృష్ణం రాజు బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఇక 2014లోనూ టీడీపీ పొత్తుతో గోకరాజు గంగరాజు గెలిచారు. నిజానికి 2024లో గోకరాజు గంగరాజు , కృష్ణం రాజు సతీమణి బీజేపీ అభ్యర్థిగా పోటీలో దిగే అవకాశం ఉందని అందరూ ఊహించారు. కానీ వైసీపీపై తిరుగుబాటు ప్రకటించిన రఘురామ కృష్ణం రాజుకే నరసాపురం సీటు ఖాయమని అంచనాలు తెరమీదకు వచ్చాయి.

### రఘురామకు మొండిచెయ్యి..

రఘురామకృష్ణం రాజుకు బీజేపీ మొండి చెయ్యి చూపింది. ఇందుకు ప్రధాన కారణం... ఆయన ఏ పార్టీలోనూ నికరంగా నిలబడరని, వైసీపీనే లెక్క చేయలేదని, కనీసం ఆ పార్టీకి రాజీనామా చేయకుండా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించటంతో బీజేపీ వెనకడుగు వేసింది. 2009 ఎన్నికల్లో కేవలం 11 వేల ఓట్లు సాధించిన భూపతి రాజు శ్రీనివాస వర్మనే తమ అభ్యర్థిగా ప్రకటించారు. పార్టీకి విశ్వాసపాత్రుడు కావటంతోనే ఈ అవకాశం ఆయనకు దక్కింది. ఇక బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత టీడీపీ, జనసేనదే కావటంతో... శ్రీనివాస వర్మ బరువు, బాధ్యతలు కూటమికే అప్పగించారు. ఇదిలా ఉంటే.. వైసీపీకి అనుకూల నిర్ణయంగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. రామకృష్ణంరాజుకు బీజేపీ టిక్కెట్టును దూరం చేయటంలో వైసీపీ కీలక పాత్ర పోషించిందని, ఒక సీనియర్ నాయకుడిని రంగంలోకి దించిందని ఇప్పటికే ప్రచారం ఊపందుకుంది.




# ఐర్లాండ్ ప్రధాని మనోడే

## సైమన్ హారీస్‌కు బాధ్యతలు

- ప్రధానిగా ఎంపిక చేసిన అధికార పార్టీ ఫైన్ గేల్
- విద్యా, ఆరోగ్య శాఖ మంత్రిగా అనుభవం
- పార్టీ విభజన విభాగంలో కీలక నేత

భారత సంతతికి చెందిన మరో వ్యక్తి ఇప్పుడు ఐర్లాండ్ దేశానికి ప్రధానిగా ఎంపికయ్యారు. ఇప్పటికే బ్రిటన్ సహా పలు దేశాల్లో కీలక పదవుల్లో ఉన్న భారతీయులు.. ఇప్పుడు ఐర్లాండ్‌లో కూడా కీలక బాధ్యతలుస్వీకరించడం గమనార్హం. సైమన్ హారీస్ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. లియో వరద్కర్ రాజీనామా తర్వాత, 37 ఏళ్ల యువ నేతకు బాధ్యతలు అప్పగించారు. పాలించే ఫైన్ గేల్ పార్టీకి కొత్త నాయకుడిగా ఎన్నికైన తర్వాత హారిస్ ఇప్పుడు దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానిగా అవతరించారు.

### నమ్మకాన్ని వమ్ము చేయను..

లియో వరద్కర్ స్థానంలో పార్టీ నాయకుడిగా నియమితులవడం తన జీవితంలో గొప్ప గౌరవమని సైమన్ హారీస్ నేడు జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. తనను ఎన్నుకున్న వారికి హారిస్ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని తిరిగి చెల్లిస్తానని అన్నారు. ఇక సైమన్ హారీస్ పూర్వీకులు ఇండియా నుంచి ఐర్లాండ్ కు వలస వెళ్లారు.. అక్కడే వారు స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు.. 1986 లో అక్కడే హారీస్ జన్మించారు.. అక్కడ అధికార పార్టీ ఫైన్ గేల్ యువజన విభాగంలో కీలక నేత. చిన్న వయస్సు నుంచి రాజకీయాల్లో చురుకుగా ఉన్నాడు. పార్టీలో వివిధ పాత్రలు పోషించారు. హారిస్ 2016 నుంచి 2020 మధ్యకాలం వరకు ఐర్లాండ్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. కరోనా మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత ఉన్నత విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ప్రశంసలు దక్కించుకున్నారు. ఆ శాఖలలో అతడు చేసిన మంచి పనులు ప్రధాన మంత్రి పీఠానికి బాటలు వేశాయి.

# జనసైనికుడి వీధిపోరాటం

## టిక్కెట్టు ఇవ్వాలని ఆందోళన

- విజయవాడ పశ్చిమ కోసం పట్టు
- అధికార ప్రతినిధి మహేష్ నిరహార దీక్ష

ఏపీలో త్రికూటమి టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య ఎన్నికల పొత్తు కొన్ని స్థానాల్లో చిచ్చు రగిల్చింది. కొన్ని నియోజకవర్గాల్లో రెండు, మూడు పార్టీల్లోనూ బలమైన ఆశావహులే ఇందుకు కారణం. అందరూ సీటు నాకంటే.. నాకే అంటూ పట్టుపడుతున్నారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్టును తనకే ఇవ్వాలంటూ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ నిరాహార దీక్షకు దిగారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "పశ్చిమ నియోజకవర్గంలో నేను లోకల్.. కూటమిలో భాగంగా నాకే సీటు కేటాయించడమే న్యాయం. అయిదేళ్లుగా కష్టపడి పని చేశా.. నాతో పాటు పశ్చిమ నియోజకవర్గం ప్రజలు శ్రమించారు. నియోజకవర్గంలో కొండా ప్రాంతల అభివృద్ధికి జనసేన పార్టీ పాటుపడింది. ఆణువణువూ నాకు తెలుసు. జనసేన పార్టీ తప్ప ఎవరికీ సీటు ఇచ్చినా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పోటీ పడటం కష్టం. ఇక్కడి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ను వేరే నియోజకవర్గానికి పంపించటానికి మా పోరాటమే కారణం. ఇక, నాకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మీద నమ్మకం ఉంది.. పవన్ కల్యాణ్ రెండవ జాబితాలో నా పేరు ఉంటుందని ఆశించాను. ఆయన చెప్పడం వల్లే దూకుడు పెంచాను.. పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అందరూ కోరుకుంటున్నారు.. నాకు సీటు ఇవ్వడమే నాయ్యం" అని పోతిన మహేష్ అన్నారు.

- భద్రాచలంలో ఘనంగా వేడుకలు
- రామయ్యను పెళ్లి కొడుకుగా చేసిన వేద పండితులు
- ఘనంగా డోలోత్సవం, వసంతోత్సవం
- పుసుపుకొట్టిన ముత్తైదువులు
- తలంబ్రాలు తయారీలో ఆడపడుచులు
- 17న సీతమ్మ మెడలో మూడు ముళ్లు వేయనున్న మిథిలాధీశుడు
- ఆన్‌లైన్‌లో కల్యాణ వీక్షణ టిక్కెట్లు అందుబాటులో



నేటి నుంచి సీతారాముల కల్యాణ పనులు

# రామయ్య పెళ్లి కొడుకాయనే

భద్రాచలం సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కళ్యాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆ నీలిమేఘశ్యాముడిని పెళ్లి కొడుకును చేశారు. దీంతో సీతారాముల కల్యాణ పనులకు అంకురార్పణ జరిగింది. ఇక.. కళ్యాణ పనుల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో డోలోత్సవం, అనంతరం వసంతోత్సవం నిర్వహించారు. ముత్తైదువులు ఈరోజు పసుపు కొట్టి పనులు ప్రారంభించి కళ్యాణ తలంబ్రాలు తయారు చేస్తే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగదేక రాముడి కల్యాణం ఏప్రిల్ 17న సీతమ్మతో జరగనుంది. మిథిలా స్టేడియంలో అభిజిత్ లగ్నాన సీతారాముల కల్యాణం అంగరంగ వైభంగా సాగనుంది. భక్త శ్రీరామదాసు చేయించిన ఆభరణాలను అలంకరించుకుని రామయ్య పెండ్లి కొడుకుగా, సీతమ్మ పెండ్లి కుమార్తెగా దర్శనమివ్వనున్నరు. ఇక.. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు.

### ఆన్ లైన్‌లో కల్యాణ టిక్కెట్లు..

కల్యాణం సెక్టార్ టికెట్లు సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చారు. శ్రీరామనవమి రోజు ఉభయ దాతల టికెట్ రుసుము రూ.7,500 కాగా, దీనిపై ఇద్దరికి ప్రవేశం ఉంటుందని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ₹2500, ₹2000, ₹1000, ₹300, ₹150 టికెట్లపై ఒక్కరికి ప్రవేశం కల్పించనున్నట్లు చెప్పారు. 18వ తేదీన పట్టాభిషేక మహోత్సవం సెక్టార్ టికెట్ల ధరను ₹1500, ₹500, ₹100గా నిర్ణయించినట్లు వెల్లడించారు. వీటిని https://bhadradritemple. telangana. gov.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని ఆలయ అధికారులు తెలిపారు.

### ప్రత్యక్షంగా రాలేని వారికి..

మరోవైపు కల్యాణం రోజున ప్రత్యక్షంగా రాలేని భక్తులు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలతో పూజ చేయించుకునే వెసులుబాటునూ ఆలయ అధికారులు కల్పించారు. దీనికోసం ₹5 వేలు, ₹1116 టికెట్లనూ ఇదే వెబ్‌సైట్ నుంచి బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు ఏప్రిల్ 1 నుంచి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు రామాలయ కార్యాలయం (తానీషా కల్యాణ మండపం)లో తమ ఒరిజినల్ ఐడీ కార్డులను చూపించి టికెట్లు తీసుకోవాల్సి ఉంటుందని ఈవో వెల్లడించారు.

# లండన్‌లో యాక్సిడెంట్

## భారతీయ విద్యార్థిని చేష్టా కొచ్చర్ మృతి

- సైకిల్‌ను ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం
- పీహెచ్‌డీ కోసం లండన్‌కు వెళ్లిన నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగి
- సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు



లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నీతి ఆయోగ్ మాజీ ఉద్యోగురాలు, పీహెచ్‌డీ విద్యార్థి చేష్టా కొచ్చర్ ప్రాణాలు కోల్పోయారు. హర్యానా గురుగ్రామ్‌కు చెందిన చేష్టా (33) గత సెప్టెంబర్‌లో పీహెచ్‌డీ కోసం లండన్ వెళ్లారు. అక్కడ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన రాత్రి సెంట్రల్ లండన్‌లో సైకిల్‌పై ప్రయాణిస్తున్న చేష్టాను ఓ ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కాగా, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఎస్పీ కొచ్చర్ కూతురే చేష్టా కొచ్చర్. కూతురి మరణవార్త విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఆయన వెల్లడించారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదం చేష్టా కుటుంబంలో విషాదం నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరగడం చాలా బాధాకరమన్నారు. గతంలో ఆమె ఢిల్లీ యూనివర్సిటీ, అశోక యూనివర్సిటీ, పెన్సిల్వేనియా, షికాగో యూనివర్సిటీలో చదువుకున్నారు. 2021 నుంచి 23 మధ్యకాలం నీతీ అయోగ్‌లో పని చేశారు. చేష్టా మృతిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్‌కాంత్ స్పందించారు. ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. చేష్టా ఎంతో ధైర్యవంతురాలని, గతంలో తనతో కలిసి పనిచేసినట్లు చెప్పారు. ఇంత త్వరగా ఆమె ఈ లోకాన్ని వదిలివెళ్లడం బాధాకరమన్నారు.

# చెరువు కుంటలు నింపాలని మొండికుంట వద్ద రైతుల నిరసన



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలంతెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిన్నరామన్ చెర్ల శివారు మొండికుంట స్టేజి వద్ద దేవాదుల కాలువల ద్వారా చెరువుకుంటలు నింపి ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి కొత్తపల్లి బాల నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రైతు సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తంచేశారు గత సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలలో కురిసిన వడగళ్ల వర్షానికి చిన్న రామ్ చర్ల గ్రామంలో వందలాది ఎకరాల పంట వడగళ్ల వర్షం నేలపాలుఅయిందని నష్ట పరిహారం అందిస్తామన్న గత ప్రభుత్వం రైతుల ఖాతాలు జమ చేస్తామనిచేయలేదు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని రైతుబంధు వెంటనే రైతు ఖాతాలో వేయాలని, రుణమాఫీ రెండు లక్షల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రామ గళ్ళ అశోక్ ,బుర్రి సుధాకర్ , అన్నెబోయిన శ్రీనివాస్, అన్న బోయిన రాజు, గంధమాల మనోహర్, రేణిగుంట ఆంజనేయులు, రేణిగుంట వెంకటేశ్వర్లు, తురక పెల్లి భాను, గుడికందుల నాగరాజు, గుడికందుల బాబు, తదితరులు పాల్గొన్నారు



# రంగ్ దే...

మన సాక్షి గొంతుక/బాచుపల్లి/బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్...



బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన హోలీ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా క్రాంతి నగర్ వాసులు రంగులతో డీజే స్టెప్పులకు డాన్సులు వేస్తూ ఉత్సాహంగా హోలీని పండుగను జరుపుకున్నారు.

## లింగం ధన గ్రామంలో స్నేహపూరితంగా హోలీ సంబరాలు





మన సాక్షి :తెలంగాణ బ్యూరో

రంగా రెడ్డి జిల్లా, కేశంపేట మండల కేంద్రంలో ఆయా గ్రామాలలోలింగం ధన లో హోలీ పండగనీ అంగరంగ వైభవంగా పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు, యువకులు కలర్స్ తో కన్నుల పండుగ జరుపుకున్నారు. సోమవారం రోజున హోలీ సమరంలో భాగంగా లింగం ధన హోలీ వేడుకల్లో పింగల్ విండో డైరెక్టర్ రాజమోని.మధుసూదన్ గౌడ్ ఆయా పార్టీల నాయకులు తో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత సైకిల్ మోటార్లపై ర్యాలీ చేపట్టి డీజే సౌండ్ తో ఆటపాటల మధ్య ఒకరికొకరు కలుసుకొని రంగులు పూస్తున్నారు. గ్రామ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణం లో స్నేహపూర్వకమైన బంధాలతో ఘనంగా హోలీ ని మండల, గ్రామ నాయకులు .గ్రామ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్నేహపూర్తంగా హోలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా పింగల్విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ యువకులతో హోలీ సంబరాలలో కలిసి పాల్గొని యువకులను గ్రామ ప్రజలను ఉత్సాహపరిచారు.

## ఘనంగా హోలీ సంబరాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో కుల మతాలకు అతీతంగా హోలీ సంబరాలు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, చల్లా రమేష్ రెడ్డి, చల్లా సురేందర్ రెడ్డి, నిడిగొండ సత్తయ్య, రా పెల్లి జనార్ధన్, విజయ డైరీ చైర్మన్ పల్లపు రామకృష్ణ, ఆముదాల సుధాకర్ రెడ్డి, ఇజ్జగిరి నారాయణ,రాజు, మానేపల్లి బాలరాజు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి అలయాని శట గోపురం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 25

మర్కుక్ మండలంలోని గల రంగనాయక స్వామి ఆలయానికి ఇనకొండ చంద్రారెడ్డి వెండి శట గోపురాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు కార్తీక్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనకొండ చంద్రారెడ్డి కూతురు ప్రణీత రెడ్డి,అక్షిత రెడ్డి,భవిక్ రెడ్డి,డిఎన్ఆర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మర్కుక్ తజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,మొర్సు శ్రీనివాస్ రెడ్డి,సాయిని మహేష్ సుర్వీ బాలనర్సయ్య,గుండా శ్రీనివాస్,టి.రమేష్ గుప్తా, బబ్బురి శీను,గాండ్ల నాగేందర్ మేర నాగరాజు,బొద్దిల భాస్కర్ రాంరెడ్డి,కార్తీక్ శర్మ,తదితరులున్నారు.

## పాములపర్తి లో ఘనంగా హోలీ సంబరాలు

హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ పాండు గౌడ్



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 25

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సంబరాలలో పాల్గొన్న స్థానిక ఎంపిటిసి ఎంపీపీ పాండు గౌడ్ మాట్లాడుతూ పాములపర్తి గ్రామంలో హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారని,రంగుల హరివిల్లు లాగా ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం,ఉండాలని అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నారు,యువకులు,చిన్నారులు పెద్దలు సంతోషంగా హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ ప్రజలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

. మన సాక్షి గొంతుక రంగారెడ్డిలిజిల్లా

ఇబ్రహీంపట్నం /రూరల్

వివిధ గ్రామాల నుంచి హైదరాబాద్ లోని పాత నగరం ఉన్న,రాజన్న బావి (ఫాలకనుమా )గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కీ వచ్చి విద్యను అభ్యసించే వాళ్ళమని. ఎన్ని కష్టాలు ఉన్న చదువును విడవలెమని, గుర్తు చేసుకుంటూ, ఆత్మీయంగా పాలకరించుకున్నారు 35 ఏండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభవం అని ఆనందం లో మునిగిపోయారు! 1987-88 విద్యా సంవత్సరంలో, ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు. వారి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ సామజిక రంగాల్లో,వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు. వీరిలో లక్ష్మిపతి గౌడ్ ధర్మతేజ పద్మారావు చంద్రశేఖర్ గౌడ్ జైహింద్ హరికిషన్ రెడ్డి నరేందర్ రెడ్డి కృష్ణమూర్తి శ్రీనివాసరావు రాజేందర్ విక్రమ్ వేంకటాద్రి శేఖర్ అల్లం శ్రీకాంత్ చంద్రశేఖర్ యాదగిరి శ్రవణ్ రామారావు పాల్గొన్నారు!



## హోలీ పండుగ సంబరాలు..



మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

హోలీ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ నీ తన నివాసంలో కలిసి హోలీ శుభాకాంక్షలను తెలియజేసిన కుత్బుల్లాపూర్ సర్కిల్ ఎస్ఎఫ్ఎ (SFA)లు. ఈ సందర్భంగా ప్రతాప్ గారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు చిట్యాల శివకుమార్, రస్తాపురం రవీందర్, వంగాల గణేష్, ప్రవీణ్, మొగులయ్య, అనిల్, బాపు గారి రవికుమార్, సంపత్ కుమార్,స్వామి దాస్, మల్లేష్ యాదవ్,శ్యామ్, శివరామకృష్ణ,జార్జ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ పట్టణంలో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు



మన సాక్షి గొంతుక మార్చి25/ చెన్నూర్

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రజలందరూ హోలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు పిల్లలు యువకులు వ్యాపారస్తులు ఉద్యోగులు ఒకరిపై ఒకరి రంగును చల్లుకుంటూ ఆనందంగా పండుగను జర్పుకున్నారు చెన్నూర్ పట్టణంలో పాత్రికేయ మిత్రుల తో చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన రామ్ లాల్ గిల్డా దంపతులు హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి కేరింతలతో ఆనందోత్సాహాల నడుమ రంగులతో జరుపుకునే ప్రకృతి పండుగ హోలీ అని మున్సిపల్ చైర్ పర్సన్ అర్చన రామ్ లాల్ గిల్డా పేర్కొన్నారు..


## శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిశిక్షణ కేంద్రం ఏర్పాటు శ్రీ కల్ప సోషల్ సర్వీసెస్ మరియు రైతు చైతన్య వేదిక బండనాగారం సొసైటీ ఆధ్వర్యంలో బండ నగారం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీ కల్ప సోషల్ సర్వీసెస్ చైర్మన్ కల్పలత మరియు సొసైటీ అధ్యక్షులు చల్ల సత్యలక్ష్మి ఉపాధ్యక్షులు బత్తిని సతీష్ కుమార్ కార్యదర్శి తెల్ల జనార్దన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ,టైలరింగ్ సెంటర్ ద్వారా గ్రామీణ మహిళలకు శిక్షణతో పాటు ఉపాధి మార్గాలు చూపిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు..





మన సాక్షి గొంతుక/నిజాంపేట్/బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలులో పాల్గొన్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, మాజీ సర్పంచ్ నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి) ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాతఃకాల సమయమందు స్వామి వారికి విశేషమైన అష్ట ద్రవ్యాలుతో అష్టాబిషేకం, విశేషమైన అలంకరణ, స్వామివారి మూలమంత్ర హోమములు, తీర్థప్రసాద గోష్ఠి ప్రత్యేక పూజలులో పాల్గొన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్ . ఈ కార్యక్రమంలో గురు స్వామి వెంకట్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేయుచున్న నిందితుల అరెస్టు

**825 గ్రాముల గంజాయి స్వాధీనం**
**5 మోటర్ సైకిల్లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 25

నిందితుల వివరాలుబ్యాగరి స్వామి తండ్రి రాజు, వయస్సు 21 సంవత్సరంలు
కోనేరు మహేష్ బాబు తండ్రి కనకయ్య,వయస్సు 20 సంవత్సరములు.ఇద్దరు నివాసం అనాజీపూర్ గ్రామం, మండలం రాయపోల్.గొల్ల రాజు తండ్రి నర్సింలు, వయస్సు 21 సంవత్సరంలు.బాకీ రాజు తండ్రి మల్లేశం,వయస్సు 20 సంవత్సరములు,
ఇద్దరి నివాసం గ్రామం ఆరెపల్లి,మండలం రాయపోల్.పంజాల అనిల్ తండ్రి ఐలయ్య, వయస్సు 25 సంవత్సరాలు.దేవుని కృష్ణమూర్తి తండ్రి బాలపోచయ్య,వయస్సు 25 సంవత్సరాలు.ఇద్దరి నివాసం బూరుగుపల్లి గ్రామం,గజ్వేల్ మండలం.క్యామిద్రి వంశీ తండ్రి రాములు,వయస్సు 23 సంవత్సరంలు.గ్రామం అహ్మదిపూర్,మండలం గజ్వేల్.పోలీస్ స్టేషన్ రాయపోల్,తొగుట సిఐ లతీఫ్ కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఐపీఎస్ మేడమ్ ఆదేశానుసారం గంజాయి ఇతర మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డిఆధ్వర్యంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి,తన సిబ్బందితో కలిసి నిన్న మధ్యాహ్నం 3 గంటల సమయమున రాయపోల్ గ్రామ శివారు అనాజీపూర్ కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా,పైఏడుగురు వ్యక్తులు 5 మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా తిరుగుచుండగా మరియు పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పట్టుకొని విచారించగా వారి వద్ద 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని విచారించగా బ్యాగరి స్వామి తన స్నేహితులతో కలసి భద్రాచలం కంది గూడెం కు వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయి తీసుకుని వచ్చి పై ఆరుగురు నిందితులకు అందరూ కలిసి కొంత సేవించి మిగిలిన గంజాయి అమ్మి డబ్బులు సంపాదిస్తామని నిర్ణయించుకొని,సమానంగా పంచుకున్నారు.ఒక్కొక్క ప్యాకెట్ 10 గ్రాములు తయారు చేసి 300 రూపాయలకు గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలలో అమ్ముదామని వెళ్లుచుండగా పోలీసులు పట్టుకోవడం జరిగింది.వారి వద్ద నుండి 5 మోటర్ సైకిల్లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈరోజు తొగుట సీఐ లతీఫ్ పై ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. పై నిందితులను చాకచక్యంగా పట్టుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నందుకు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి రాయపోల్ ఎస్ఐ, రఘుపతిని,సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్,రాయపోల్ ఎస్ఐ రఘుపతి ఇరువురు మాట్లాడుతూ గ్రామాలలో మరియు హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ' ప్రజల్లో నూతనోత్తేజం వెల్లివిరియాలి '

**హోలీ సంబురాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్.సుష్మా మహేందర్ రెడ్డి**
**రంగుల మయంగా మారిన వార్డులు, కాలనీలు, గ్రామాలు**
**కాలనీల్లో, చిన్నారులు, యువకుల కేరింతల మోత**
**శంషాబాద్ మునిసిపల్ మండల,ఘనంగా హోలీ సంబురాలు**





మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాలు చిన్నారులు, యువకులు, పెద్దలు ఘనంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు.రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోశంషాబాద్ మునిసిపల్ వివిధ గ్రామాల్లో, వార్డులలో, కాలనీలలో హోలీ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారుల కేరింతలు.... యువకుల బ్యాండ్ మేళ నృత్యాలు... ఒకరిపై మరొకరు ప్రేమతో రంగులు చల్లుకోవడంతో హోలీ పండుగకు రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ఒక ప్రత్యేక కళ వచ్చింది. ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కాముని దహనం నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ గ్రామాల్లోమున్సిపాలిటీ, శంషాబాద్ మండలం చిన్నారులు, యువకులు ఒకరిపై మరొకడు రంగులు చల్లుకుంటూ, కోడిగుడ్లు కొట్టి హోలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల్లో మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ హోలీ వేడుకల్లో పాల్గొని ఆనందంగా హోలీ పండుగ నిర్వహించారు. అనంతరం ఇంట్లో చేసిన తీపి వంటకాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు. గ్రామాల్లో ఒక అపురూపమైన స్పందన చిన్నారులు, యువకులు సృష్టించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ, మున్సిపాలిటీ, మండలం లో గ్రామాలు హోలీ సంబురాల నడుమ ఆనందోత్సవాలతో, చిన్నారుల కేరింతల నడుమ రంగుల మయంగా మారాయి. ముఖ్యంగా హోలీ పండుగను పురస్కరించుకుని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు లో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొల్లం సుష్మా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...ప్రకృతి ప్రసాదించిన అన్ని రంగులతో ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలని, ప్రజల జీవితాల్లో ఆనందోత్సవాలు, నూతన ఉత్తేజం వెల్లి విరియాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆమె ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ సంబురాల్లో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మనోహర్ గౌడ్, సునీల్ గౌడ్, సాయి, సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో ముస్లింల దాడిని ఖండించాలి

**పిట్టల బస్తిని కాళీ చేయించేందుకే పథకం ప్రకారం దాడులు**
**బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన విశ్వహిందూ పరిషత్**



మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో

ఇందిరమ్మ రాజ్యంలో హిందువులకు రక్షణ కరువైంది. ఇందిరమ్మ రాజ్యంలో అడుగడుగునా హిందువులపై దాడులు జరుగుతున్నాయి. హోలీ పండుగ సంబరాలు చేసుకునేందుకు సిద్ధమైన హిందువులపై ముస్లింలు దాడికి దిగడం హేయమైన చర్య.
ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా చెంగిచెర్ల గ్రామం పిట్టల బస్తిపై ముస్లింలు దాడి చేయడం తీవ్ర దిగ్భ్రాంతికరం. కత్తులు, కర్రలు, మారనాయుధాలతో దాదాపు 300 మంది మూకుమ్మడిగా దాడికి దిగి హత్యాయత్నం చేయడం దుర్మార్గం. ఈ దాడిలో ఓ గర్భిణీ స్త్రీ తీవ్రగాయాల పాలు కావడం.. మరో మహిళ తనకు తీవ్ర గాయమై గాంధీ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుండటం.. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు అని చూడకుండా విచక్షణారహితంగా దాడికి పాల్పడటం ఆటవిక చర్య అని విశ్వహిందూ పరిషత్ మండిపడింది. ఈ మేరకు సోమవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్ , రాష్ట్ర సహకార్యదర్శి,భాను ప్రసాద్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లిం మూకలపై వెంటనే తెలంగాణ రాష్ట్రం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో పోలీసులే సాక్షులు అని వారు పేర్కొన్నారు. పోలీసుల కళ్ళెదుటే ముస్లిం యువకులు విచక్షణ కోల్పోయి హిందూ మహిళలపై, హిందూ యువకులపై దాడి చేస్తున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దాడికి పాల్పడిన దుండగులను ఇప్పటికి కూడా అరెస్టు చేయకపోవడం.. తూతూ మంత్రంగా కేసులు నమోదు చేయడం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న హిందూ వ్యతిరేక చర్య అని వారు విమర్శించారు. బెంగళూరులో జరుగుతున్న హిందూ వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగడం చూస్తుంటే రజాకార్ల కాలం గుర్తొస్తుందని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ కరువైపోతుందని, బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెంగిచెర్ల పిట్టల బస్తీ బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని , వారికి వైద్య సదుపాయం కల్పించి ఆర్థిక సహాయం చేయాలని, అదేవిధంగా పోలీసులు పక్షపాత ధోరణి వీడి చెంగిచెర్ల పిట్టల బస్తీని జిహాది మూకల భారీ నుంచి కాపాడాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లోనే ఇంతటి దారుణాలు జరుగుతుంటే ప్రభుత్వము ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించడం క్షమించరాని నేరమని విశ్వహిందూ పరిషత్ నేతలు ఆక్షేపించారు.పగుడాకుల బాలస్వామి
ప్రచార ప్రముఖ్
విశ్వహిందూ పరిషత్




# ములుగు బార్డర్ చెక్ పోస్టును తనిఖీ చేసిన గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి

**ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలకు ప్రణాళికలు సిద్ధం**
**పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు**

మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 25

గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేని నగదు కానీ మద్యం మరియు ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను,మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఎలాంటి ఆధారాలు లేకుండా 2,36,000/- రూపాయలు తీసుకొని వెళుతున్న అతని వద్ద నుండి డబ్బులు సీజ్ చేయడం జరిగింది.అట్టి డబ్బులను వెంటనే కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు.సదరు వ్యక్తి కలెక్టర్ కార్యాలయం కి వెళ్లి గ్రీవెన్స్ అధికారులకు ఆధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని తెలిపారు.చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని 24%శ%7 విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి వాహనాన్ని క్షున్యంగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ తనిఖీలు చేయాలని తెలిపారు.రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు.

# పాములపర్తి లో ఘనంగా హోలీ సంబరాలు

**హోలీ సంబరాల్లో పాల్గొన్న బిజెపి మర్కూక్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్**



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 25

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు.హోలీ పండుగ సంబరాలలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ పాములపర్తి గ్రామంలో హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారని,బిజెపి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి పాములపర్తి గ్రామానికి రావడం కార్యకర్తల మధ్యలో హోలీ జరుపుకోవడన్ని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బిజెపి భూత్ అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి లో ఘనంగా హోలీ సంబరాలు

**బిజెపి మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు**
**హోలీ సంబరంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామ్ రెడ్డి**



మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 25

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు. పాములపర్తి లో హోలీ పండుగ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ పాములపర్తి గ్రామంలో హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారని,బిజెపి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి పాములపర్తి గ్రామానికి రావడం కార్యకర్తల మధ్యలో హోలీ జరుపుకోవడన్ని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బిజెపి భూత్ అధ్యక్షులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మునిసిపల్ కార్మికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న జనగామ ఎంపీపీ మేకల కళింగ రాజు



బతుకమ్మ కుంట వద్ద హోలీ వేడుకల్లో పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,తదితరులు



హోలీ వేడుకల్లో జనగామ రియల్ ఎస్టేట్ యూనియన్ నాయకులు

# హోలీ ఆనందాల కేళీ........

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జిల్లా వ్యాప్తంగా రంగుల పండుగ హోలీ ని చిన్నా,పెద్దా,కులం,మతం, భేదం లేకుండా ఉత్సాహంగా జరుపుకున్నారు.అలాగే జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో పట్టణ ప్రజలందరూ ఒకే చోట చేరి రంగులు జల్లుకుంటూ నృత్యాలు చేశారు.పలువురు నాయకులు పార్టీలకు అతీతంగా హోలీ వేడుకల్లో పాల్గొనడం జరిగింది




జనగామ పట్టణ మిత్ర మండలి అధ్వర్యంలో హోలీ వేడుకలు




హోలీ అనంతరం యువకులతో చిలువేరు అభి గౌడ్



వనిత గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో
హోలీ వేడుకల్లో మహిళలు




క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులతో హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషా షేక్,అధికారులు



జనగామ పట్టణ ఆర్య వైశ్యుల అధ్వర్యంలో హోలీ సంబరాలు

# బికినీలో సరాజేన్



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన స్టైలిష్ మూవీ పంజాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ సారాజేన్ డయాస్. ఈ అమ్మడు తర్వాత తెలుగు లో పెద్దగా కనిపించలేదు. కానీ ఆ తర్వాత కొన్నాళ్ల పాటు బాలీవుడ్ లో సందడి చేసింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ లతో సందడి చేస్తోంది. వెండితెరపై హీరోయిన్ గా రాణించడంలో విఫలం అయినా కూడా వెబ్ సిరీస్ల్లో నటిగా రాణిస్తోంది. మరో వైపు సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఆ ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉంటాం. టాప్ రికార్డులు తిరగరాసే సినిమాలు తాజాగా మరోసారి సారాజేన్ తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. బికినీ అందాలతో మతి పోగొట్టిన సారా జేన్ పిక్స్ వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న కూడా వెండి తెరపై సందడి చేయదేం అనే కామెంట్స్ వస్తున్నాయి. సినీ కెరీర్ ఆరంభించి ఇన్నాళ్లు అయినా కూడా ఇంకా నెట్టింట సందడి చేస్తున్న సారా జేన్ భవిష్యత్తులో అయిన నటిగా వెండి తెరపై వెలుగు వెలుగుతుందేమో చూడాలి. హీరోయిన్ గా మరోసారి ఈ అమ్మడికి ఒక్క సారి ఛాన్స్ వస్తే బాగుండు అంటూ ఆమె ఫోటో షూట్ అందాలు చూసిన వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి సారా కి మళ్లీ సినిమాల్లో రీ ఎంట్రీ దక్కేనా చూడాలి.


# ట్రైబల్ ప్రియా!



టాలీవుడ్ సీనియర్ నటి ప్రియమణి లేటెస్ట్ లుక్ నెట్టింట వైరల్ గా మారింది. ప్రముఖ నటుడు ఆమె ఫోటోలపై ఆసక్తికరంగా స్పందించారు. సీనియర్ నటి ప్రియమణి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో గుర్తుండిపోయే సినిమాల్లో నటించింది. తెలుగు సినిమా లతో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. స్టార్ హీరోలకు జోడీగా నటించి మెప్పించింది. 'పెళ్లైన కొత్తలో', 'యమదొంగ', 'నవవసంతం', 'ద్రోణ', 'గోలీమార్' వంటి చిత్రాలతో తెలుగు ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. తెలుగు లోనే కాదు.. ఇటు తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సీనియర్ నటి అప్పట్లో వరుస సినిమాలతో అదరగొట్టింది. తనకంటూ అభి మానులను సంపాదించుకుంది. ప్రస్తుతం సీనియర్ హీరోయిన్ గా తన రేంజ్ కు తగ్గ సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటోంది. విభిన్న పాత్రలు పోషిస్తూ వస్తోంది. అభిమానులతో మరింతగా ఖుషి చేస్తోంది. ఓవైపు వెండితె రపై మెరిపిస్తూనే.. మరోవైపు సోషల్ మీడి యాలోనూ తన బ్యూటీఫుల్ లుక్స్ తో ఆకట్టు కుంటోంది. నయా లుక్స్ తో ప్రియమణి ఫోటోషూట్లు చేస్తోంది. తాజాగా ట్రైబల్ లుక్ లో మెరిసింది. బ్యూటీఫుల్ శారీలో ఫోటోషూట్ చేసింది. ఫ్లడ్ లైట్ లా మెరిసి పోయే అందంతో కట్టిపడేసింది.

# స్క్రీన్ టు పొలిటిక్స్

ఇన్నాళ్లు బాలీవుడ్ శత్రువర్గంపై తనదైన శైలిలో విరుచుకుపడిన కంగన, ఇకపై రాజకీయ శత్రువులపైనా విరుచుకుపడాల్సిన సన్నివేశం వచ్చేసింది. ఎట్టకేలకు కంగనకు ఎంపి అయ్యే యోగం కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ (బిజెపి) వచ్చే లోక్సభ ఎన్నిక లకు ఐదవ జాబితాను విడుదల చేయగా, ఈ జాబితాలో కంగన పేరు ఉంది. 111 మంది లోక్సభ అభ్యర్థుల జాబితాలో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గం నుండి నటి కంగనా రనౌత్ భాజపా ఎం.ఎల్.ఏ అభ్యర్థిగా పోటీకి దిగుతోంది. తనను తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిమాని అని పదే పదే చెప్పుకునే కంగనా రనౌత్‌కి ఇది ఎన్నికల అరంగేట్రం. ఇటీవలే రామ మందిర శంకుస్థాపనలోను కంగన పాల్గొన్నారు. తాజాగా X (గతంలో ట్విటర్)లో కంగనా మండి నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించింది. అధికారికంగా పార్టీలో చేరడం గౌరవంగా భావిస్తున్నానని క్వీన్ అన్నారు. ''నా ప్రియమైన భారత్ ..భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎల్లప్పుడూ నా బేషరతు మద్దతును కలిగి ఉన్నాయి. నేడు బిజెపి జాతీయ నాయకత్వం.. నా జన్మస్థలం హిమాచల్ ప్రదేశ్, మండి (నియోజకవర్గం) నుండి 2024 లోక్ సభ అభ్యర్థిగా నన్ను ప్రకటించింది. ఎన్నికల్లో పోటీ చేయడంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. పార్టీలో అధికారికంగా చేరడం నాకు గౌరవంగా ఆనందంగా భావి స్తున్నాను. నేను ఒక విలువైన కార్యకర్త, నమ్మకమైన ప్రజా సేవకు రాలిగా బరిలో దిగేందుకు వేచి చూస్తున్నాను'' అని కంగన రనౌత్ పోస్ట్ చేశారు.





# కృతి.. ఓపెన్ హార్ట్

బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. తాజాగా ఈ బ్యూటీ తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో నెట్టింట హల్చల్ సృష్టించింది. వైట్ కలర్ ఔట్ఫిట్లో కృతి క్లీవేజ్ షోతో కుర్రాళ్లకు కైపె క్కించింది. మత్తెక్కించే కాటుక కళ్లతో మైకం కమ్మే చూపులతో మెస్మరైజ్ చేసింది. కృతి ఘాటు పోజులు చూసి కుర్రాళ్ల గుండె జారి గల్లంత యింది. ప్రస్తుతం కృతి లేటెస్ట్ ఫొటోలు నెట్టింట బాగా వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ ఫొటోలు చూసి కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు. ఇంతందం దారి మళ్లేనా అంటూ పాటలు పాడుకుంటున్నారు. వావ్ కృతి వాట్ ఏ బ్యూటీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. కృతి యూ ఆర్ సో హాట్ అంటూ ఫైర్, హార్ట్ ఎమోజీలతో తమ ప్రేమనంతా కురిపించేస్తున్నారు.



# శివగామి లెవెలే వేరబ్బా

సీనియర్ నటి రమ్య కృష్ణ ఏజ్ పెరుగుతున్నా కొద్దీ మరీ యంగ్ గా మారిపో తోంది. శివగామీ లేటెస్ట్ లుక్ చూస్తే మాత్రం అందరూ నోరెళ్ల బెట్టాల్సింద రానురాను మరింత యంగ్ గా మారిపోతోంది టాలీవుడ్ సీనియర్ నటి రమ్య కృష్ణన్ . ఐదు పదుల వయస్సు దాటినా చెక్కుచెదరని అందంతో ఆకట్టుకుం టోంది. ప్రస్తుతం కెరీర్ లో రమ్య కృష్ణ సెకండ్ ఇన్నింగ్స్ విజయవంతంగా కొనసాగిస్తోంది. ప్రభాస్ 'బాహుబలి వంటి భారీ చిత్రాల్లో నటించిన తర్వా మరింత క్రేజ్ పెరిగింది. తెలుగు, తమిళంలో రమ్య కృష్ణ స్టార్ హీరో చిత్రాల్లో కీలక పాత్రలో నటిస్తూ తన అభిమానులు, ఆడియెన్స్ ను అల స్తోంది. విభిన్న రోల్స్ తో ఆకట్టుకుటోంది. చివరిగా 'లైగర్', 'రంగమ ర్తాండ', 'జైలర్', 'గుంటూరుకారం' వంటి చిత్రాలతో అలరించింది. బ్యా టు బ్యాక్ సినిమాలతో వెండితెరపై ఇలా తెగ సందడి చేస్తోంది. మరోవై సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా కనిపిస్తోంది. ముఖ్యంగా త లేటెస్ట్ లుక్ కు సంబంధించిన ఫొటోలను అభిమానులతో పంచుకుంటు షాకిస్తోంది. మెరిసిపోతున్న చర్మ సౌందర్యంతోనూ, యంగ్ లుక్ తోనూ ఆ ట్టుకుంది. ప్రకాశవంతమైన అందంతో చూపుతిప్పుకోకుండా చేసింద ప్రస్తుతం ఈ బ్యూటీఫుల్ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.